ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహిం చారు. వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, వైద్య సహాయ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దీనిని వైద్య పరీక్షల ద్వారా గుర్తించి నిర్మూలన చేయవచ్చని మలేరియా పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే దీనివల్ల అనేక అనర్థాలు వ్యాపించే అవకాశం ఉందని వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి ప్రమీల, ఎంపిహెచ్ఈఓ కే శ్రీనివాసులు, హెచ్వి కోటేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ గోపికృష్ణ, ఏఎన్ఎంలు, ఎంపిహెచ్ఎస్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఉత్తమ ఎంపీటీసీ పురస్కారాన్ని అందుకున్న రెక్కల అనిత

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసన సభ్యులు టీటీడీ పాలక మండల సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రోత్సాహంతో, ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషించిన వగ్గంపల్లి ఎంపీటీసీ రెక్కల అనితకు మంగళవారం ఒంగోలు లోని ఎన్టీఆర్ కళాపరిషత్ వేదికగా ప్రకాశం జిల్లా సర్పంచుల వ్యవస్థాపక అధ్యక్షులు జీ.వీరభద్రాచారి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీటీసీ పురస్కారాన్ని అందుకున్నారు.

యాచవరం ఎంపీటీసీకి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని యాచవరం ఎంపిటిసి, అర్ధవీడు మాజీ ఎంపిపి నన్నెబోయిన రవికుమార్ యాదవ్ కు ఉత్తమ స్థానిక నాయకత్వ పురస్కారం దక్కింది. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాపరిషత్‌లో పంచాయతీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరభద్రాచారి మంగళవారం అందజేశారు. లోకల్ గవర్నమెంట్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఈ ప్రశంస పత్రాన్ని ప్రకటించింది. రవికుమార్‌ను సన్మానించారు.

బోగోలు సర్పంచికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని బోగోలు సర్పంచి చేగిరెడ్డి పోతిరెడ్డికి ఉత్తమ స్థానిక నాయకత్వ పురస్కారం దక్కింది. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాపరిషత్‌లో పంచాయతీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరభద్రాచారి మంగళ వారం అందజేశారు. లోకల్ గవర్నమెంట్ ఛాంబర్, ఆంధ్ర ప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఈ ప్రశంస పత్రాన్ని ప్రకటించింది. పోతిరెడ్డిని సన్మానించారు.

మొక్కుబడిగా డీఆర్‌సీ సమావేశం

- గడప గడపలో వచ్చిన సమస్యలను పరిష్కరించండి
- వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడండి
- వెలుగొండ ముంపు గ్రామాల సమస్యలు త్వరగా పరిష్కరించండి
- అధికారులకు మంత్రుల సూచన

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లా సమీక్ష సమావేశం (డిఆర్‌సి) మొక్కుబడిగా నిర్వహించారు. జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రధాన సమస్యలపై చర్చ జరగలేదు. గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు జరిగిన పురోగతిపై సమీక్ష లేదు. హడావుడిన వచ్చి హడావుడిన సమావేశం ముగించుకొని ప్రజాప్రతినిధి వెళ్లిపోయారు. జిల్లా ప్రజల తాత్కాలిక అవసరాలు తీర్చడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. మంగళవారం ఆయన అధ్యక్షతన జిల్లా సమీక్షా మండలి సమావేశం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్, పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రస్తుత స్థితిగతులపై చర్చించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం బాధ్యతా యుతంగా పనిచేయాలని చెప్పారు. ముఖ్యంగా ఈ వేసవిలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలుగకూడదన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిధుల సమస్య ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. గడప గడపకూ కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున ఇసుక విషయంలో పేదలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలన్నారు. స్థానిక వాగుల నుంచి ఇళ్ల అవసరాల కోసం తీసుకెళ్తున్న ఇసుకను జె.పి. సంస్థ ప్రతినిధులు అడ్డుకుని ఇబ్బందులు కల్పిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారని, ఈ విషయంలో జె.పి. ప్రతినిధులకు నిర్దిష్ట ఆదేశాలు ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన సి.పి.డబ్ల్యు. పథకాలకు నూతన జవసత్వాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓ. అండ్ ఎం. పనులను నిర్లక్ష్యంగా చేసేవారిని బ్లాక్ లిస్టో పెట్టాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుంచి మనకు రావలసిన నీటి వాటాను తీసుకుని సి.పి.డబ్ల్యు. పథకాలకు నింపే విషయంలో ప్రజాప్రతినిధుల ద ృష్టికి కూడా అధికారులు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. నాటుసారా తయారీని అడ్డుకునే క్రమంలో అమాయక గిరిజనులను ఇబ్బందులు పెట్టకుండా క్షేత్రస్థాయి విషయాల పట్ల ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి చెప్పారు. వెలిగొండ ప్రాజెక్ట్ వల్ల నిర్వాసితులవుతున్న అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేసేలా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మంత్రి సురేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలు, లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధే ముఖ్యమంత్రి. జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని చెప్పారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కూడా పనిచేసి జిల్లాను ముందుకు నడిపించాలని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులు తమ నియోజక వర్గాలలోని సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధిగారులను కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వింతనూతలపాడు. నియోజకవర్గంలోని పేర్నమిట్టలో అర్హులుగా గుర్తించిన 3 వేల మందికి ఒంగోలు మండల పరిధిలో స్థలాలు ఇవ్వాలని అధికారులు యోచిస్తున్నారని, అలాకాకుండా పేర్నమిట్టలోనే స్థలం చూపి పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు. చీమకుర్తి, తదితర చోట్ల రెడ్ లింగ్ పనులకు బిల్లుల చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. వీటికి కూడా ఆర్ అండ్ ఆర్ అవార్డులు ఖరారు చేయబోతున్నట్లు వివరించారు. కాగా, మంత్రి సురేష్ మాట్లా డుతూ అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్.డి.ఓ. అజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సెల్ఫీ ఛాలెంజ్ సిగ్గుచేటు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : టిడ్కో ఇళ్ల పేరుతో ఒంగోలు నగర ప్రజల నుంచి 14,000 వేల మంది వద్ద డబ్బులు కట్టించుకొని 4000 వేల ఇళ్లు కట్టి అవి కూడా పూర్తి నిర్మాణాలు చేయకుండా మాజీ ఎమ్మెల్యే దామచర్ల సెల్ఫీ ఛాలెంజ్ చేయడం సిగ్గు చేటని బాలినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద టిడిపి మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సెల్ఫీ చాలెంజ్ చేయడం కాదని, ప్రజల వద్ద నుంచి కట్టించుకున్న డబ్బులకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీ ప్రభుత్వ హయాంలో మీరు టిడ్కో ఇళ్ల పేరుతో 14,000 వేల మంది వద్ద డబ్బులు కట్టించుకొని నాలుగు వేల ఇళ్ల నిర్మాణ చేపట్టి అవి కూడా పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. మీరు చేసిన పాపాలకు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు ఇంటి కోసం కట్టించుకున్న వారికి మేము డబ్బులు కడుతున్నామని గుర్తు చేశారు.యరజర్ల వద్ద పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇద్దామని ఏర్పాటు చేస్తే పేదలకు స్థలాలు ఇవ్వకుండా కోర్టులను ఆశ్రయించినది మీరు కాదా అని ప్రశ్నించారు.

సోరం రమణారెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలో నీరుకొండ సింగయ్య అధ్వర్యంలో కారుమంచి గ్రామ మాజీ కన్వీనర్ కీ.శే. సూరం రమణారెడ్డి కాంస్య విగ్రహాన్ని మాజీ మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ మరియు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, విజయ్ భాస్కర్, ఆరు మండలాల నాయకులు మంగళవారం పాల్గొని నివాళులు అర్పించారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని జేవి సింధు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ అనంతరం స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వైద్యాధికారిని జేవి సింధుజ మాట్లాడుతూ మన ఇండ్ల పరిసరాలలో నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలలోనిగుంటల్లో నీరు నిల్వలు ఉన్నట్లయితే అక్కడ దోమలు చేరి వాటి ద్వారా మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి శుక్ర వారాన్ని డ్రై -డే ఫ్రైడే గా చేసుకొని ఇంటి ముంగిటలలో నీటి గుంటలో నిలువలు ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంతేకాక పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా చాలా అవసరమన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ర్యాలీ నిర్వహి ంచి మండల ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్యమని డాక్టర్ సింధుజ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ తులసి, సిహెచ్ఓ తులసి ప్రసాద్, స్టాఫ్ నర్స్ విజయ, యుడిసి నగేష్, ఫార్మసిస్ట్ రవి కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ మరియు ధారవి మరియు చైతన్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గాయపడిన బాలిక

విశాలాంధ్ర-కంభం : స్థానిక జుమ్మా మసిద్ సెంటర్‌లో సయ్యద్ జాహేదా 6వ తరగతి చదువుతున్న అమ్మాయి స్కూల్ నుండి ఇంటికి వెలుతున్న సమయంలో అమ్మాయిపై కుక్కలు కరవడం వలన అమ్మాయి గాయపడిన ఘటన స్థానిక జుమ్మా మసీద్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక గ్రామ పంచాయతీ 7 వార్డు మెంబెర్ అత్తర్ షేక్ హుస్సేన్ దాదా మాట్లాడుతూ రంజాన్ ప్రారంభం కాక ముందు పంచాయతీ ఆఫీసులో అధికారికి వినతిపత్రాన్ని ఇచ్చారన్నారు.

కరవు ప్రాంత అభివృద్ధికి నిమ్జ్

శాలాంధ్ర-పామూరు : కరువు ప్రాంతమైన కనిగిరి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అప్పుడు శాసనసభ్యులుగా ఉన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందడం జరిగింది. పామూరు, పీసీ పల్లి మండలాలలో నిమ్జ్ ఏర్పాటుకు కొంతమేరకు స్థల సేకరణ జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య.ధోరణికి నిరసనగా మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై శాఖా పరమైన చర్యలు

ఉపాధి పనులు పరిశీలించిన ఏపీడీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కూలీల మాస్టర్లలో వ్యత్యాసం ఉన్నందున ఉప్పుగుండూరు ఫీల్డ్ అసిస్టెంట్ సాల్మన్ పై శాఖపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడి వెంకటస్వామి తెలిపారు. సోమవారం ఉప్పుగుండూరు గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఏపీడి పరిశీలించారు. కూలీల మస్టర్లను పరిశీలించగా పని ప్రదేశంలో ఉన్న కూలీలకు మాస్టర్లకు వ్యత్యాసం ఉండడంతో ఫీల్డ్ అసిస్టెంట్ సాల్మన్, టెక్నికల్ అసిస్టెంట్ సుమన్‌పై ఏపిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రోజువారి మస్టర్లలో 100కు పైగా వ్యత్యాసం ఉండడంతో ఫీల్డ్ అసిస్టెంట్ సాల్మన్ ను సస్పెండ్ చేస్తూ టెక్నికల్ అసిస్టెంట్ సుమన్‌కు షోకాజు నోటీసులు జారీ చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అను దినాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో త్రాగునీటి సౌకర్యం నీడనిచ్చేందుకు టెంట్లు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలుపై వర్క్‌షాప్ పెట్టండి

- వైసీపీ పాలనలో అమలుకు నోచుకోని ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు
- మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునలను కోరిన దళితనేత నీలం

విశాలాంధ్ర-ఒంగోలు : వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రిలీఫ్ కు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అసైన్మెంట్ కమిటీ సమావేశం సందర్భంగా కలెక్టరేట్లో జరిగిన సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మంత్రులను కలిశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, రిలీఫ్ జీవోల అమలు గురించి మంత్రులు ఇద్దరితో నాగేంద్ర మాట్లాడారు. ఐపిసి 376 అత్యాచార కేసుల్లో బాధిత మహిళకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని 2020 ఫిబ్రవరి 4న అమరావతిలో జరిగిన స్టేట్ లెవెల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు సైతం ప్రకాశం జిల్లా కలెక్టరేట్లో అమలు కావడం లేదన్నారు. ప్రకాశం జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, రిలీఫ్ జీవోల అమలుకు సంబంధించి పోలీసు రెవెన్యూ అధికారులకు అవగాహన లేదన్నారు. కేసులు నమోదు చేసేటప్పుడు ఫిర్యాదు రాసే దగ్గర బాధితులపై పోలీసుల ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు.

స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా అయ్యలూరివారిపల్లి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయతీ మహిళ స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఈ మేరకు పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరెడ్డి చేతుల మీదుగా అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతినారాయణరెడ్డి అవార్డును అందుకున్నారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపిక చేసిన ఉత్తమ పంచాయితీ అవార్డులో భాగంగా అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయితీ మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయితీగా జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచి ఈ అవార్డు అందుకోవడం జరిగింది. పంచాయితీలో ముత్యాల భారతి నారాయణరెడ్డి సొంత డబ్బులతో గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జిల్లాలోనే అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సర్పంచి భారతినారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల భారతి నారాయణరెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన ఆసరా పథకం క్రింద 36 మంది ఎంపికై పథకం డబ్బులు వచ్చిన సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయంలో సర్పంచి ముత్యాల భారతినారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదే విధంగా జిల్లాలోని స్నేహపూర్వక ఉత్తమ పంచాయితీ అవార్డు అందుకున్న ముత్యాల భారతి నారాయణరెడ్డిని మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆసరా పథకం మహిళలు ఒక వరం లాంటిదని అన్నారు. మహిళలు ఆసరా పథకం క్రింద వచ్చిన డబ్బులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి పంచాయితీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్ ఐటీ ఎక్కడ..?

విశాలాంధ్ర-పామూరు : 2018 సంవత్సరంలో మండలములోని దుబాగుంట వద్ద మంజూరు కాబడిన ఏపీజే అబ్దుల్ కలాం ట్రిపుల్ ఐటి విద్య సంస్థ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈనాడు అ ప్రదేశంలో నిర్మాణంను అడ్డుకున్న వై.సి.పి పాలకుల మన ప్రాంతం అభివృద్ధి పై మమకారం లేని నాయకుల నిర్లక్ష్య ధోరణిని మంగళవారం కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి మండల టిడిపి నాయకులతో కలిసి సెల్ఫీ దిగి అభివృద్ధి పైన చాలెంజ్ విసిరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు డి శంకర్, మండల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

గిద్దలూరులో పర్యటించిన ఆర్మీ అధికారి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులో ఆర్మీ అధికారి బ్రిగేడియర్ కె.సోమశేఖర్ సేనా మెడల్ పర్యటించారు. పట్టణంలోని ఆర్మీ హాస్పిటల్ ఈ.సి. హెచ్.ఎస్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో మాజీ ఆర్మీ ఉద్యోగులు, ఆర్మీ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ముందుగా కార్యక్రమంలో హాజరైనందుకు వచ్చిన సోమశేఖర్‌ను స్థానిక సైనికులు, మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. ఆఫీసర్ ఇన్చార్జ్ వింగ్ కమాండర్ సురేంద్ర, లెఫ్టినెంట్ కల్నల్ వినోద్ కన్వాసి మరియు తదితర సైనికులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమకారుడు ఆదర్శనీయుడు బొర్ర పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - ఒంగోలు : ఎన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మరియు సామాజిక ఉద్యమకారుడు బొర్రా పూర్ణచంద్ర రావు ఐదో వర్ధంతి ఒంగోలులోనే మల్లయ్య లింగం భవనం సిపిఐ ఆఫీసులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు ప్రజాస్వామిక వాది విశ్రాంతి పంచాయతీ ఎస్ సి ఆవుల సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొర్ర పూర్ణచంద్రరావు 984లో ఉద్యోగ సంఘాలన్నిటిని ఐక్యం చేసి 52 రోజులు చారిత్రాత్మకమైన సమ్మెను నిర్వహించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. నిస్వార్ధంగా ఉద్యోగుల సమస్యల కోసం పనిచేసే అనేక సామాజిక ఉద్యమాలకు అండగా నిలబడ్డారని కొనియాడారు. ఆయన స్పూర్తితో సంఘ నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య, రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు సిపిఐ నాయకులు సర్దార్ ఎన్జీవో సంఘం మాజీ నాయకులు అడకాస్వాములు అఖిలభారతయాదవ్ మహాసభ అధ్యక్షులు బొట్ల రామారావు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి బి సుబ్బారావు బహుజన రచయిత కత్తికళ్యాణ్ కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ఎం జార్జి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదినారాయణ సువర్ణ బాబు ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి కార్మిక నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

కోటి కుటుంబాల ఆశీర్వాదం

- ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

కరపత్రాలు విడుదల చేస్తున్న టీజేఆర్ తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి కోటికిపైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని, ఆయా కుటుంబాలు జగనన్న పాలనకు మద్దతుగా నిలిచారని సంతనూతలపడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు అన్నారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా టిజెఆర్ మాట్లాడుతూ జగన్ విప్లవాత్మకమైన నిర్ణయాలతో, పేదలకు అండగా పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాపితంగా 31లక్షల మందికి నివేసిత స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు. 17లక్షల ఇళ్లు నిర్మించారన్నారు. రూ.2లక్షల 7వేల కోట్లు బటన్ నొక్కటం ద్వారా నేరుగా పేదలకు నగదు బదిలీ చేసి పేదలను ఆదుకున్నారన్నారు. పేదవారికి సంక్షేమ పథకాల పరంపర కొనసాగుతుందన్నారు. ఇవన్నీ చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారన్నారు. మా నియోజక వర్గాలలోకి వచ్చి మా ఇంటి ముందుకు వచ్చి మమ్మల్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ ఇంటి ముందుకు పోయి చంద్రబాబు మూలాలు లేనివాడా అని సంబోధించటం ఎంత వరకు సబబన్నారు. అలాగే జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డిని టార్గెట్ చేసి విమర్శలు చేయటం పరిపాటిగా మారిందన్నారు. దళితుల వ్యక్తిగత తప్పు,ఒప్పుల కారణంగా జరిగిన హత్యలకు పార్టీ బాధ్యత వహించదన్నారు. వచ్చే ఎన్నికలలో జగనే తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్నారు.

27న బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ, సీపీఎం నాయకుల పిలుపు
- ఒంగోలు నగరంలో విస్తృతంగా ప్రచార భేరి

ప్రచార భేరిలో పాల్గొన్న సీపీఐ, సీపీఎం నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : మతోన్మాద బిజెపిని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ, సిపిఎంలు చేపట్టిన ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఈనెల 27వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ, సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. ప్రచార భేరి కార్య క్రమంలో భాగంగా మంగళవారం కొత్త కూరగాయల మార్కెట్ సాగర్ సెంటర్ బైపాస్ సెంటర్ సాయిబాబా గుడి మంగమూరు రోడ్డు శ్రీనివాస్ మహల్ సెంటర్ కొత్తపట్నం బస్టాండ్ నెల్లూరు బస్టాండ్ సెంటర్లో ప్రచారం నిర్వహించారు. సిపిఐ,సీపీఎం నగర కార్యదర్శులు పివిఆర్ చౌదరి, జి రమేష్ పివిఆర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయవలసిన సమయం ఇది లేకుంటే మనందరి భవిష్యత్తు చీకటమై పోతుంది. వ్యతిరేకంగా ఈనెల 27వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు అద్దంకి బస్టాండ్ లో బహిరంగ సభ జరుగుతోంది కావున యావన్మంది ప్రజలు బహిరంగ సభకు హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్‌డి సర్దార్, ఉప్పుటూరి ప్రకాశరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, నరశింహారావు,సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు శ్రీరామ్ శ్రీనివాసులు అత్తంటి శ్రీనివాసులు టీ.మహేష్, మారెళ్ళ సుబ్బారావు, టీబిఎస్ రాజు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందిన సంఘటన యర్రగొండ పాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామ సమీపంలో మంగళ వారం ఉదయం జరిగింది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని గుర్రపు శాల గ్రామ సమీపంలో డ్రిప్ పైపుల లోడుతో వెళుతున్న బోలోరో వాహనంకు విద్యుత్ తీగలు తగలడంతో శ్రీనాథ్ (26) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. విద్యుత్ తీగలు కిందకు ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. యర్రగొండపాలెం ఎస్సై జి.కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వీఆర్‌పాలెం పంచాయతీకి తృతీయ బహుమతి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ 2021-2022 ఏడాదికి గాను స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలతో కూడిన గ్రామం విభాగంలో వినోదరాయునిపాలెం గ్రామపంచాయతీకి తృతీయ బహుమతి లభించింది. గ్రామపంచాయతీలో మౌలిక సదు పాయాలను కల్పించి గ్రామాన్ని స్వచ్ఛ సుందరంగా ఉండేలా కృషి చేసినందుకు గాను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ ఘట్టమనేని అశోక్ బాబును సోమవారం ఒంగోలులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శాలువా కప్పి సత్కరించారు. ఉత్తమ పంచాయతీగా వినోదరాయుని పాలెం ఎన్నికైనందున స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్ ను ఎంపీపీ నలమలపు అంజమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్, సర్పంచ్‌లు పల్లెర్ల అంజిరెడ్డి, పోలినేని వెంకటేశ్వర్లు, రమేష్, ఎంపీటీసీ పొద పవన్ తదితరులు సన్మానించారు.

మంత్రులను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు కలెక్టర్ ఆఫీస్‌లో మంగళవారం జరిగిన డిఆర్‌సి సమావేశమునకు హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, మంత్రి ఆదిమూలపు సురేష్‌లను కనిగిరి శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్‌లతో కలిసి పామూరు మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకముగా పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికముగా నిధులు కేటాయించి మండల అభివృద్ధికి సహకరించాలని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి మంత్రులను కోరారు. కార్యక్రమంలో గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డిలు ఉన్నారు.

ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు అందజేత

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉత్తమ పంచా యతీలకు పురస్కారాలు అందజేశారు. కొమరోలు పంచాయతీ ఆరు రంగాలలో చింతలపల్లి ఐదు, రెడ్డిచర్ల ఐదు, రాజుపాలెం నాలుగు, అల్లినగరం మూడు, ముక్తాపురం ఒకటి రాజుపాలెం నాలుగు, అల్లినగరం 4 రంగాలలోపురస్కారాలను పంచాయతీ కార్యదర్శులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కామూరి అమూల్య మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చిందని గ్రామస్థాయిలో పంచాయతీల ద్వారానే రాజ్యపాలన జరగాలని మహాత్మా గాంధీ కలలు కన్నారని ఆ కలలను నేడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మండల విస్తరణ అధికారి రాధాకృష్ణమూర్తి, మండల పరిపాలన అధికారి చల్లా శ్రీనివాస కుమార్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అంతేకాకుండా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ బాలాజి అశోక్, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ర్యాలీలో పాల్గొన్నారు.

మోదీని గద్దె దించేవరకు పోరాటం చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం :
లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపదను ఆదాని, అంబానిలతో సహా కార్పొరేట్ శక్తులకు దారధత్తం చేస్తున్న ప్రధాని మోడిని గద్దె దించేంత వరకు పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి, జిల్లా సీపీఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణలు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల మోడిని గద్దె దించాలని, దేశాన్ని కాపాడాలని కోరుతూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార జాతలో భాగంగా మంగళవారం సాయంత్రం పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు అధ్యక్షవర్గంగా సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, సీపీఎం కార్యదర్శి డి సోమయ్యలు వ్యవహరించారు. ఈ సందర్భంగా రమాదేవి, నారాయణలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం ప్రజలపై వివిధ రకాల పన్నులను వేస్తూ మరోవైపు బడా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలను ప్రకటిస్తూ పేదలకు కష్టాలను, నష్టాలను మిగిల్చుతున్నారని ఆరోపించారు. అంతర్జాతీయంగా అత్యంత సంపన్నులున్న దేశంగా భారత్ ఉందని, అదే సందర్భంలో అత్యంత పేదలు ఉన్న దేశంగా కూడా భారత్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ ప్రధానిగా ఉన్న మోడి దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం మోడి, ఆదానిలకు జపం చేస్తూ దేశ సంపదను వారికి దాసోహం చేస్తున్నారని తీవ్రంగా దుయ్య బట్టారు. తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుతామని పేదపదే చెప్పిన బీజేపి అధికారంలోకి వచ్చిన తరువాత అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిత్యావసర వస్తువులను గణనీయంగా పెంచుకుంటూ పోతుందని విమర్శించారు. అలాగే పెట్రోలు, డీజిల్ ధరలు అంతర్జాతీ యంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ భారత్‌లో మాత్రం రోజురోజుకు పెట్రేగిపోతున్నాయని, దీంతో మోటారు రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడి అధికారంలోకి వచ్చేనాటికి గ్యాస్ సిలిండర్ ధర రూ.420 ఉండగా నేడు 1200లకు పైగా పెరిగిందని మోడి అభివృద్ధి అంటే ఇదేనేమోనని ఆమె వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి చేకూర్చుకునేందుకు బీజేపీ భారతదేశ సైన్యాన్ని కూడా ఉపయోగించుకోవడం నీతిమాలిన చర్య అని తీవ్రంగా విమర్శించారు. మోడి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కాని మోడి తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల పట్ల రాష్ట్రంలో వైసీపీ అటు ప్రధాన ప్రతిపక్ష పార్టీ టీడీపీలు రెండు మెతకవైఖరి అవలంభిస్తూ మోడి వంత పాడుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఆర్ వెంకట్రావు, ఎస్‌కె కాశిం, పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, సీపీఎం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, జి రమేష్, డికేఎం రఫి, గుమ్మా బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అంతర్జాతీయ మలేరియా దినోత్సవం" సందర్భంగా దోమలు పుట్టకుండా మరియు దోమలు కుట్టకుండా చర్యలు చేపట్టడం ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, చికెన్ గున్యా, డెంగీ, ఫైలేరియాసిస్ మరియు మెదడువాపు వంటి వ్యాధులను నివారించవచ్చని మార్కాపురం జిల్లా ఉప వైద్య శాఖ అధికారి డాక్టర్ కే. రాహుల్ తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ చేసే పాత్రలపై మూతలు పెట్టుకోవాలని, తాగి పారవేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, వాడని రోళ్ళు, పాత టైర్లు వంటి వాటిలో నీరు చేరకుండా, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మార్కాపురం పట్టణ మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరి కుమార్ తెలిపారు. ప్రతివారం "ఫ్రైడే- డ్రైడే" కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం రోజున ఇంటిలో నీరు నిల్వ చేసే పాత్రలైన బకెట్లు, బిందెలు, గంగాళాలు, డ్రమ్ములు, ట్యాంకులు తదితర పాత్రలను శుభ్రం చేసి ఒక పూట ఆరబెట్టాలని అరవింద ఘోష్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్. శ్రావణ్ తేజ అన్నారు. ఇంటి పరిసరాలలో పుదీనా, బంతి, తులసి, రోజ్ మేరీ, లావెండర్ వంటి మొక్కలు పెంచడం ద్వారా దోమలు ఇంటిలోకి ప్రవేశించకుండా కొంతవరకు నివారించవచ్చని సంజీవరెడ్డి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

ఇంటి కిటికీలకు, సెప్టిక్ ట్యాంకు వెంటుకు మెష్ ఏర్పాటు చేసుకోవాలని, రాత్రిపూట నిద్రించే సమయంలో దోమతెరలు వాడాలని మార్కాపురం పట్టణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఇజ్రాయెల్ కోరారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉన్నట్లయితే వేస్ట్ ఆయిల్ మరియు కిరోసిన్ వంటివి చల్లడం ద్వారా దోమలు పెరగకుండా చేయవచ్చని హెల్త్ సూపర్వైజర్ బి. శ్రీకాంత్ తెలిపారు. సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల సమయంలో ఇంటిలోని కిటికీలు, తలుపులు, దోమలు రాకుండా మూసి ఉంచాలని, దోమలు కుట్టకుండా పొడవాటి చేతులున్న లేత రంగు దుస్తులు ధరించాలని సూపర్వైజర్ ఆర్ నాగేంద్ర రెడ్డి తెలిపారు. మార్కాపురం పట్టణంలోని అరవింద ఘోష్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యాధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మార్కాపురం పట్టణ పురవీధుల గుండా మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బదుగు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పీసీపల్లి : మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్నటువంటి కూలీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బదుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెదచెర్లోపల్లి మండలంలోని బుద్దారెడ్డిపల్లి పాతపాడు ఎన్టీఆర్ నగర్ కొత్తపాలెం గ్రామాలలోని ఉపాధి కూలీల పని ప్రదేశంలోకి వెళ్లి ఉపాధి పథకంలో ప్రభుత్వాలు చేపట్టినటువంటి మార్పులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో ప్రారంభంలో ఉన్నటువంటి ఉపాధి కూలీలకు సంబంధించిన ఏ సౌకర్యము నేడు అమలు కావటంలేదని ఉపాధికి కూలీలను దూరం చేసేటువంటి చర్యలు చేపట్టారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల నోట్లో మట్టి కొట్టేటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బడ్జెట్లో కోత విధించడం ఇందులో భాగమని తెలిపినారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునుటకు కూలీలందరూ ఏకమై భవిష్యత్తులో జరిగే పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

సైనికుల్లా పనిచేసి టీడీపీ జెండా ఎగురవేద్దాం

- సోషల్ మీడియాను వినియోగంచుకోవాలి
- ఇంటిగ్రేటెడ్ శిక్షణలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తే 2024 ఎన్నికల్లో కనిగిరిలో తెలుగు దేశం పార్టీ గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆర్టిఎస్ మన టీడీపీ, టెలిగ్రామ్ యాప్‌ల గురుంచి ఆయా విభాగాల ప్రతినిధులు అరుణారెడ్డి, నక్కా శ్రీనివాస్, ఎస్‌వి రామయ్య, వెంకన్న హాజరై శిక్షణ ఇచ్చారు. ఉగ్ర మాట్లాడుతూప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలని లేదంటే ఉపేక్షించేది లేదన్నారు. బూత్ స్థాయిలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు చేసి పార్టీ ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ,వార్డు పార్టీ అధ్యక్షులు, తెలుగు మహిళలు, ఐటీడీపీ కో ఆర్డినేటర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లక్కవరంలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని లక్కవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గత 14 రోజుల నుండి జరుగుతున్న పారిశుద్ధ్య పనులు మంగళవారం కూడా కొనసాగాయి. గ్రామ కార్యదర్శి ఎస్కె నూరుల్లా దగ్గరుండి పారి శుద్ధ్య కార్మికులు, ఇతర కూలీల చేత గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, సైడ్ కాలువల్లో పేరుకు పోయిన మురికిని తొలగించే కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతప్ప వర్ధంతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చెంచు స్వాతంత్ర సమరయోధులు కుడుముల బయన్న (పెద్ద బయలోడు) హనుమంతప్ప వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి రవీంద్రారెడ్డి, ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ శ్రీశైలం వారు పూలమాలవేసి అంజలి ఘటించారు. ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ సమరయోధులు చేసిన త్యాగాలను అందరూ స్మరించు కోవాలని, చెంచు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అణగారిన చెంచు గిరిజనుల అభివృద్ధిపదంలో పయనించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమానికి కుడుములు మూగన్న, భూమని మంతన్న, శ్రీను నాయక, గ్రామంలోని చెంచులు పాల్గొన్నారు.

పంట నష్టంపై ప్రాథమిక అంచనా

విశాలాంధ్ర-తాళ్లూరు : పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు తయారీలో వ్యవసాయ శాఖ నిమగ్నమై ఉందని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి మంగళవారం ఆయన క్షేత్ర పర్యటన నిర్వహించారు. వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు నాగంబొట్లవారి పాలెం, రామభద్రాపురం, వెలుగువారిపాలెం, అయ్యలపాలెం, రెడ్డినగర్, తూర్పు గంగవరం గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన నువ్వుల పంట, ప్రత్తి, గుమ్మడి, అరటి, జామ, కరివేపాకు తదితర పంటలను పరిశీలించారు. ప్రాథమిక సమాచారాన్ని ప్రభు త్వానికి అందజేయడం జరుగుతుందని, తదుపరి ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల మేరకు పంట నష్టపరిహారాన్ని అంచనా వేయడం జరుగుతుందని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచండి

- డాక్టర్ చైతన్య కృష్ణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి దోమ పుట్టకూడదు కుట్టకూడదు అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. పాత టైర్లు, కూలర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించ వలసినదిగా సూచించినారు. డాక్టర్ ఉజ్వల, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ధీరజ్, సోమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, రాఘవేంద్రరావు, ఆదిలక్ష్మి, సులోచన శోభ, మహేంద్ర తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఒంగోలుకు చెందిన కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బి నిడమానూరు గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో కిమ్స్ వైద్యశాల వైద్యులు డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ రాణి, ఇతర వైద్య బృందం షుగర్, బిపి, గుండె, కిడ్నీ, కంటి సంబంధ, ఎముకలు, కీళ్లు, నరాలు సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో 60 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు గుర్తించి కిమ్స్ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, కార్డుల ద్వారా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు .వైద్య శిబిరంలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-కనిగిరి : మలేరియా నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యతని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ అబ్దుల్ కలాం అన్నారు. మంగళవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం, చలితో కూడిన జ్వరం, తలనొప్పి ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెంద కుండా పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం "దోమ పుట్ట రాదు దోమ కుట్ట రాదు" "చేయి చేయి కలుపుదాం మలేరియాను అరికడదాం "పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ బోర్డ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలు మలేరియా వ్యాధిని పడకుండా ఉండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఎన్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి. సరోజిని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని 3 గ్రామాలలో ఖాళీ ఏర్పడిన గ్రామ వాలంటీర్ల పోస్టులకు ఈ నెల 26వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల గ్రామ వాలంటీర్ల పోస్టులకు రాజీనామా చేయడం వల్ల 5 గ్రామ వాలంటీర్లు పోస్టులు ఖాళీలు ఏర్పడ్డాయని వాటి రిజర్వేషన్ ప్రాతిపదికన నియామకం చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని తూర్పు పాలెం కు చెందిన క్లస్టర్ 6 కు యస్ సి జనరల్, క్లస్టర్ 9 కి ఎస్సీ మహిళ, మన్నేపల్లి గ్రామంలో క్లస్టర్ 8 ఓసి, శివరామపురంలో క్లస్టర్ 5కు బీసీ మహిళ, క్లస్టర్ 6కు బీసీ జనరల్ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంబంధిత రిజర్వేషన్లు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలవారు ,పదవ తరగతి ఆపై చదువుకున్న వారు రిజర్వేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని మే 1వ తేదీన దరఖాస్తుల పరిశీలన చేయడం జరుగుతుందని, మే 3వ తేదీన దరఖాస్తుదారులకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తామని, మే 4వ తేదీన శిక్షణా కార్యక్రమం ఉంటుందని, మే 5వ తేదీ నుండి నూతనంగా విధుల్లో చేరిన గ్రామ వాలంటీర్లు తమ విధులను నిర్వహించవలసి వస్తుందని ఆయన తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన

విశాలాంధ్ర-అర్ధవీడు : ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిపిస్తూ మంగళవారం ప్రదర్శన చేశారు. మాగుటూరు యూనిట్ పరిధిలోని బసిరెడ్డిపల్లిలో సర్పంచ్ ఈశ్వరభాయి ఆధ్వర్యంలో ప్రదర్శన సాగింది. ఏఓ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రతి రైతు ఒక ఎకరం లోనైనా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. తద్వారా కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పెట్టుబడి తగ్గించుకోవచ్చన్నారు. పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి రవీంద్ర రెడ్డి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు తీర్చమంటే ఇళ్లు కూలుస్తారా..?

ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-చీమకుర్తి :
చీమకుర్తి పట్టణంలోని ఏకలవ్య నగర్ నందు గిరిజన కులానికి చెందిన కుటుంబాల వారు కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. జగనన్నే మానమ్మకం -మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ బాపతు వెంకటరెడ్డిని వార్డులో ఉన్న సమస్యల గురుంచి మహిళలు నిలదీశారు. మున్సిపల్ ఎలక్షన్ నాడు ఓట్లు అడగాడానికి వచ్చావు మళ్ళీ ఇప్పుడు కనిపించావు అని గిరిజన మహిళలు 11వ వార్డు కౌన్సిలర్‌ను ఉమ్మడి సమస్యలపై అడిగి నందుకు వార్డు కౌన్సిలర్, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రాజకీయంగా గిరిజనులపై కక్షపూరితంగా నోటీసులు ఇచ్చి రెడ్ మార్కులు వేసి గృహాలు తొలగిస్తామని బెదిరింపులు అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. మొదటగా గిరిజన గృహాలను సందర్శించి సమస్యలు తెలుసుకుని డ్రైనేజీ పక్కన ఉన్న గృహాలపై వేసిన రెడ్ మార్కును మరియు వాగు ఎక్కడి నుండి వస్తుందో ఎక్కడ వరకు ఉన్నదో పరిశీలించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య అధ్యక్షత వహించారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుల నిర్మూలన పోరాట సమితి కేవిపియస్ రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు మాట్లా డుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో స్థానిక గిరిజన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించమని అడిగి నందుకు కక్షపూరితంగా రాజకీయ దురుద్దేశంతో 11వ వార్డు కౌన్సిలర్ బాపతు వెంకటరెడ్డి మరియు చీమకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ అమాయక గిరిజనులకు గిరిజనుల ఇండ్లను తొలగి స్తామని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీమకుర్తి పట్టణం పుట్టినప్పుడు నుండి గిరిజన ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారని, చీమకుర్తిలో చాలా వాగులు ఉన్నవని వాటిని కూడా సర్వే చేయాలని వాగులు మొత్తం సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కేవలం గిరిజనులపై కక్ష సాదిస్తున్న కమిషనర్ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి బాపట్ల పార్లమెంట్ గిరిజన విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు పేరం శ్రీనివాసరావు చీమకుర్తి మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతక్రింది అశోక్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాలెం ఎలమంద బాబు యాదవ రచయితల సంఘం పిన్నికి శ్రీని వాసరావు కేవీపీస్ నాయకులు టి.రామారావు, పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు బక్క బాలరాజు, బహుజన నాయకులు విస్తర్ల శంకర్ బహుజన్, కేయస్‌పియస్ నాయకులు ఆర్ రాంబాబు, కే యస్ పి యస్ నాయకులు కొండలు, బీజేపీ నాయకులు పాత్రాని నాగార్జున ,ఎరుకల హక్కుల పోరాట సమితి మండల నాయ కులు దేవరకొండ నాగేశ్వరావు,పేరం నాగయ్య, దేవరకొండ నాగయ్య, పేరం అంజయ్య, పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి తిరుణాల

విశాలాంధ్ర - దొనకొండ: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం 9వ వార్షికోత్సవాన్ని మంగళవారం ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం 5 గంటల నుంచే ప్రత్యేక పూజలు, గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రుల వారి కళ్యాణ వేడుకలు జరిగాయి. ఈ కళ్యాణ వేడుకల్లో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తాళిబొట్టు సమర్పించి కళ్యాణం జరిపించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన వారికి అన్నదానం చేశారు. రాత్రికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు